క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన పీడీ


కేంద్రాన్ని పరిశీలిస్తున్న పీడీ శాంతిశ్రీ

సరుబుజ్జిలి: అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బగాది శాంతిశ్రీ ఆదేశించారు. నందికొండ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం సమకూర్చే పౌష్టికాహార సరుకులను లబ్ధిదారులకు సకాలంలో అందించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత


పుస్తకాలను అందజేస్తున్న మాధవరావు తదితరులు

జలుమూరు: విద్యార్థుల కోసం జగ్గన్న మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సేవలు అందించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి బి.మాధవరావు అన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఇంగ్లిష్ గ్రామర్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. ట్రస్ట్ తరఫున డైరెక్టర్ జుత్తు సింహాచలం విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం గురువులకు కృతజ్ఞతాభివందనం కార్యక్రమం ద్వారా గురువులకు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో–2 రవిప్రసాద్, హెచ్‌ఎంలు ఇప్పిలి వేణు గోపాలరావు, జి.రఘునాథరావు, భాస్కరరావు, ఉపాధ్యాయులు వాసంతి, రాధిక, నీలవేణి, ప్రభావతి, లక్ష్మి, సుశీల, శ్రీదేవి ఉన్నారు.

జెండర్ ఆధారిత హింస తగదు


పాతపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

సరుబుజ్జిలి: లింగ వివక్షతను రూపుమాపేందుకు అందరూ కృషిచేయాలని వైకేపీ ఏపీఎం కలమకుమారి పాండ్యన్ అన్నారు. జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమంపై శుక్రవారం పాతపాడు, పాలవలస గ్రామాల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో వైకేపీ సీసీలు రోజాలత, లక్ష్మి, మహిళాసంఘాల సభ్యులు ఉన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై అవగాహన



ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సింహాచలం

నరసన్నపేట: ఓటర్లంతా ఈవీఎం, వీవీ ప్యాట్‌ల పనితీరు, వినియోగించే విధానంపై అవగాహన పెంచుకోవాలని తహసీల్దార్ ఎ.సింహాచలం, ఎన్నికల డీటీ శరత్ కోరారు. మేజరు పంచాయతీ నరసన్నపేటలో వివిధ ప్రాంతాల్లోని ఓటర్లకు ఈవీఎం, వీవీ ప్యాట్‌ల పని తీరుపై శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కల్పించారు.

'నాడు–నేడు' పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న నాయకులు

పోలాకి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'నాడు–నేడు' పథకంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు గుత్తేదారులకు సూచించారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఆదేశాలతో మండలపరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడుతో కలసి శుక్రవారం పనులను పరిశీలించారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నేడు మాస్టర్ ప్లాన్‌పై సమావేశం

ఆమదాలవలస: ఆమదాలవలస పురపాలక సంఘం, పురపరిసర మండలాలకు సంబంధించి శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) ఆధ్వర్యంలో ఇటీవల రూపొందించి డ్రాఫ్ట్‌మాస్టర్ ప్లాన్‌పై ప్రజల నుంచి సూచనలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సుడా అధికారులు పాల్గొని డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై చర్చిస్తారన్నారు. ఎల్‌టీపీలు, పురప్రముఖులు, కాలనీ వెల్ఫేర్, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, పురపాలక అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రముఖులు హాజరై తగు సూచనలు అందించాలని కమిషనర్ కోరారు.

గృహ నిర్మాణాలు వేగవంతం


సరుబుజ్జిలి: మాట్లాడుతున్న ఎంపీడీవో మురళీమోహన్‌కుమార్


సారవకోట: మాట్లాడుతున్న జయరాజ్


పాతపట్నం: మాట్లాతున్న నర్సింగరావు

సారవకోట: జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి జయరాజ్ సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జగనన్న కాలనీల్లో విద్యుత్ సదుపాయం, మంచినీరు, రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెలాఖరు నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో రాంబాబు, తహసీల్దార్ హనుమంతరావు, ఈఓపీఆర్డీ రేణుక, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్‌శాఖల ఏఈలు శ్రీనివాసరావు, రమేష్, ఎంఈవో ఎంవీ రమణ ఉన్నారు.

పొందూరు: జగనన్న కాలనీలతో పాటు నిర్మాణాల్లో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో సీపాన హరిహరరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్వహించనున్న మెగా మేళాలో మిగిలిన ఇళ్ల ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. గృహ నిర్మాణశాఖ ఏఈ సన్యాసిరావు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

సరుబుజ్జిలి: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంచేయాలని ఎంపీడీవో పీవీ మురళీమోహన్ కుమార్ అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో సబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని జగనన్న కాలనీలు నిర్మాణాలు చేస్తూ మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ లక్ష్మినారాయణ, హౌసింగ్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పాతపట్నం: జగనన్న కాలనీ ఇళ్ల లబ్ధిదారులు 2024 జనవరి 31వ తేదీలోగా నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సచివాలయ ఇంజినీర్లు కృషి చేయాలని హౌసింగ్ డీఈ వి.నర్సింగరావు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇళ్ల నిర్మాణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 18 గ్రామ సచివాలయ పరిధిలోని 471 జగనన్న ఇళ్ల నిర్మాణాల లక్ష్యం కాగా బెస్మెంట్ లేవల్‌లో 316, లింటల్ లెవల్‌లో 9, రూఫ్ లేవల్‌లో 146 ఉన్నాయన్నారు. డిసెంబర్ నెలలో నిర్మాణాలు వేగవంతం చేసి, లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మండల ప్రత్యేకాధికారి ఎం.కరుణాకరరావు, హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈ రమేష్, ఏపీవో సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కల్యాణ్‌రామ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్‌లు, సచివాలయ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరువ


మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- అయ్యవారిపేటలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

సరుబుజ్జిలి: ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ మండలం అయ్యవారిపేట గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి అందుకు సంబంధించిన బ్రోచర్లను అందజేశారు. ప్రతి సచివాలయానికి అభివృద్ధి పనుల కోసం రూ. 20 లక్షలు ప్రభుత్వం సమకూర్చిందన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించే మార్గం చూపించారు. అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కర్నేని నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురం రామారావు, టిడ్కో రాష్ట్ర డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తి, సూర్యారావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ


మెళియాపుట్టిలో ర్యాలీ చేస్తున్న దృశ్యం


సారవకోట: ర్యాలీ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

సారవకోట: ఓటరు నమోదుపై మండల కేంద్రంలో అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ హనుమంతరావు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. దీని కోసం ప్రతి శని, ఆదివారాల్లో పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారన్నారు. అలాగే ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను బీఎల్‌వోలు ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో పరిశీలన చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జయరాజ్, డీటీ మధుబాబు, ఆర్‌ఐ బేగం, వీఆర్వోలున్నారు.

మెళియాపుట్టి: కొత్తగా ఓటు హక్కు కోసం 18 ఏళ్లు పూర్తయిన వారంతా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సరోజిని అన్నారు. రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలసి శుక్రవారం మండల కేంద్రంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఓటు హక్కు వజ్రాయుధమని, దానిని వినియోగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. మూడు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ వైకుంఠరావు, మహిళాపోలీస్ భారతి ఉన్నారు.

ఓటర్ నమోదుపై నేడు, రేపు ప్రత్యేక శిబిరాలు

నరసన్నపేట: కొత్త ఓట్ల నమోదు కోసం శని, ఆదివారాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తహసీల్దార్ ఎ.సింహాచలం శుక్రవారం తెలిపారు. ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ బీఎల్‌వోలు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండాలని సూచించారు. అర్హులందరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ జాబితాలో తమ పేరు ఉన్నదీ లేనిదీ తెలుసుకొని మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే బీఎల్‌వోలకు తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల తుది జాబితా విడుదలకు జనవరి ఐదో తేదీని ఎన్నికల సంఘం గడువుగా ప్రకటించిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత స్వచ్ఛందంగా ఓటు కోసం ఫారం–6 పూర్తి చేసి ఇవ్వాలని కోరారు.


నరసన్నపేట: లుకలాంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఆరంగి మురళి తదితరులు


సరుబుజ్జిలి: చినకాగితాపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


ఆమదాలవలస రూరల్: నెల్లిపర్తిలో సంక్షేమ పథకాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజాప్రతినిధులు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఆమదాలవలస, పాతపట్నం, నరసన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు.


కొత్తూరు: బలదలో సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


పొందూరు: లైదాంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


పోలాకి: డీఎల్‌పురంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు


సారవకోట: మాకువ సంక్షేమ పథకాల చార్ట్ ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కిడ్నీ రోగికి పింఛన్ అందజేత


సన్యాసికి పింఛన్ అందజేస్తున్న నాయకులు

కొత్తూరు: నీలకంఠాపురం గ్రామానికి చెందిన గేదెల సన్యాసి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. డయాలసిస్ రోగి కావడంతో ఇతనికి ప్రభుత్వం నెలకు రూ. పది వేలు పింఛన్‌ను కొత్తగా మంజూరు చేసింది. పింఛన్ మొత్తాన్ని సన్యాసికి వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి మఠం పూర్ణ శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృషి మేరకు సన్యాసికి పింఛన్ మంజూరైనట్టు పూర్ణ చెప్పారు.

సంక్షేమానికి పెద్దపీట

- స్పీకర్ తమ్మినేని సీతారాం


పాఠశాలలో నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. తాడివలస గ్రామంలో పలు భవనాలను శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్ఎంఎస్ నిధులు రూ. 44 లక్షలతో పూర్తి చేసిన భవనాన్ని, రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఏపీసీ జయప్రకాష్, ఎంపీపీ కిల్లి ఉషారాణిలతో అదనపు తరగతి గదులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా ఆరోగ్యానికి, విద్యకు సీఎం జగన్ పెద్ద పీట వేశారన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, నాయకులు తమ్మినైన కృష్ణకుమారి, పైడి పోలయ్య, తమ్మినైన వాసుదేవరావు, మండల జేసీఎస్ కన్వీనర్ బాడాన క్రిష్ణ, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జైప్రతాప్‌కుమార్, కంబాపు సూర్యారావు, అన్నాజీ, అనకాపల్లి చిన్నబాబు, కంఠ గోవింద ఉన్నారు.

కళాశాలకు మంచి పేరు తీసుకురండి: ఎమ్మెల్యే కృష్ణదాస్


కృష్ణదాస్‌కు ఆహ్వానాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్ లత

నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎంతో చరిత్ర ఉందని.. దీనికి మరింత గుర్తింపు వచ్చే విధంగా అధ్యాపక బృందం పనిచేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో కళాశాలను నేషనల్ అక్రిడికేషన్ అసెస్‌మెంట్ కౌన్సిల్ (నాక్) బృందం సందర్శించనుంది. దీంట్లో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యేని ప్రిన్సిపాల్ పి.లత శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపక బృందంతో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రస్తుతం బీ–గ్రేడ్‌లో కళాశాల ఉందని ఇంకా మంచి గ్రేడ్ కోసం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా నాక్ బృందం వస్తుందని ప్రిన్సిపాల్ వివరించారు. కళాశాలకు ఎటువంటి అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ శాంతి హేమ్, అధ్యాపకులు రవికుమార్, అన్నాజీరావు ఉన్నారు.

హిరమండలం ఏఎంసీ చైర్మన్‌గా నీరుషా


నీరూషాకు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: హిరమండలం వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన సారిపల్లి నీరూష నియామకమయ్యారు. నియామక పత్రాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి బలద గ్రామంలో నీరుషాకు శుక్రవారం అందజేశారు. కమిటీటి గౌరవ చైర్మన్‌గా ఎమ్మెల్యే రెడ్డి శాంతి వ్యవహరిస్తారు. వైస్ చైర్మన్‌గా బొడ్డేపల్లి భాస్కరరావు, సభ్యులుగా కరణము అనసూయ, రావాడ అప్పలమ్మ, శిమ్మ పాపారావు, యామాజి రామలత, లుకలాపు శ్రీనివాసరావు, ఉంగట మన్మథరావు, అలికాన లక్ష్మీబాయి, నిమ్మక పార్వతి, మెగల్ నిన్నబాయి, ఎ.శ్రీనివాసబాబ ప్రసాద్, సారిపల్లి ఉషారాణి, మీసాల జగదీష్ ఎంపికయ్యారు.

ఏసుక్రీస్తు జీవితం ఆదర్శప్రాయం

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి


క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని యోవేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్లో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సందర్భంగా వేసిన ప్రత్యేక సెట్టింగ్ అందర్నీ ఆకుట్టుకుంది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ సూర్యం, పాస్టర్‌లు బాలరాజు,బర్నాస్, బెంజిమెన్, సింహాద్రి, స్టెఫెన్‌పాణి పాల్గొన్నారు.

రికార్డుల్లో సాగుభూమిగా మార్చాలని వినతి

హిరమండలం: వంశధార కుడి ప్రధాన కాలువ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం భూమికి భూమి ఇచ్చేందుకు అప్పట్లో ఒప్పందం జరిగింది. ఆమేరకు రైతులకు భూమిని అందించారు. సుభలయ, దుర్బలాపురం, కోరాడ రెవెన్యూ పరిధిలో సుమారు 80 ఎకరాలు 96 మంది రైతులకు కేటాయించారు. ఆ భూములు రైతులు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా ఇప్పటికీ ఉన్నాయి. అడంగల్ రైతుల పేరిట లేకపోవడంతో క్రయ విక్రయాలతో పాటు బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు పొందేందుకు వీలులేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో హిరమండలం ఎంపీటీసీ సభ్యురాలు మీసాల రజిని, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్డిశాంతిని ఆశ్రయించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ రికార్డుల్లో రైతుల సాగు భూములుగా మార్చాలంటూ సిఫార్స్ లేఖ ఇచ్చారు. ఆ లేఖతో రైతులు తహసీల్దార్ బి.మురళీమోహన్‌ను శుక్రవారం కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో పి.రామారావు, ఎస్.మురళీ, రమణయ్య, కె.మన్మథరావు, రామ్‌నాథ్ పాణిగ్రహి ఉన్నారు

సంక్షిప్తంగా..

ఉత్తమ ఉద్యోగులుగా ఇద్దరు ఎంపిక


భాస్కరరావు, జనార్దనరావులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఉన్నతాధికారులు

కొత్తూరు: కొత్తూరు సీహెచ్‌సీ ఐసీటీసీ సెంటర్‌లో పనిచేస్తున్న కౌన్సిలర్ చింతాడ భాస్కరరావు, ల్యాబ్ టెక్నీషియన్ శెట్టి జనార్దనరావులకు ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా అధికారులు ఎంపిక చేశారు. వీరికి జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం, జ్ఞాపికలను డీఎంహెచ్‌వో బొడ్డేపల్లి మీనాక్షి, ఎయిడ్స్ నియంత్రణ జిల్లా అధికారి డాక్టర్ అనూరాధా అందజేశారు.

బాలలను పనిలో పెట్టుకోరాదు

పాతపట్నం: బాల కార్మికులను పనిలో పెట్టరాదని సహాయ కార్మికాధికారి వి.జయశంకర్ అన్నారు. జిల్లా, మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో పాతపట్నం, కొరసవాడ గ్రామాల్లోని వివిధ దుకాణాను, షాపుల్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు.

ఈ–క్రాప్, ఈకేవైసీ తప్పనిసరి

పొందూరు: ధాన్యం కొనుగోలుకు ఈ–క్రాప్, ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్ రైతులకు సూచించారు. క్రిష్టాపురం ఆర్‌బీకేని శుక్రవారం సందర్శించారు. ఈ–క్రాప్ చేయించుకున్న రైతులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఏడీఏ ఎస్.వెంకటరావు, ఏవో బెండి బాబ్జీ, వైఎస్సార్‌సీపీ నాయకుడు గార వెంకటరమణ ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జలుమూరు: జార్ఖండ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ పాగోటి రామినాయుడు ఇటీవల మృతి చెందారు. దీంతో తిమడాంలో ఉంటున్న అతని కుటుంబ సభ్యులను నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం పరామర్శించారు. రామినాయుడు సోదరుడు..ఢిల్లీ మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ రామకృష్ణకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. పరామర్శలో ఎంపీపీ వాన గోపి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్ ఉన్నారు.

ఆర్‌బీకేల్లోనే ధాన్యాన్ని విక్రయించండి

నరసన్నపేట: రైతులు ధాన్యాన్ని ఆర్‌బీకేల్లోనే విక్రయించాలని వ్యవసాయాధికారి కె.సునీత అన్నారు. కామేశ్వరీపేట, చోడవరంలో గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశాలను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోలు పద్ధతులు వివరించారు. ఈ–క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులంతా ధాన్యాన్ని ఆర్‌బీకేల్లో విక్రయాలు చేసుకోవచ్చన్నారు. ధాన్యం సిద్ధంగా ఉంటే వీఏఏని సంప్రదిస్తే తగు సూచనలు చేస్తారన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

నరసన్నపేట: పింఛన్ పరంగా ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నమైన వాటిని సకాలంలో తమ దృష్టికి తీసుకువస్తే తగు పరిష్కారం సూచిస్తామని ఎస్‌టీవో కొండలరావు అన్నారు. స్థానిక కోవెల వీధిలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో నరసన్నపేట, పోలాకి మండలాలకు చెందిన విశ్రాంత ఉద్యోగుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పరంగా పింఛన్‌దారులు అన్ని సౌకర్యాలను వినియోగించుకోవచ్చునన్నారు. సంఘం అధ్యక్షుడు ఎస్.ప్రభాకరరావు, కార్యదర్శి బి.మోహనరావు, సభ్యులు యూ.లింగరాజులు మాట్లాడుతూ.. డిసెంబర్ 17న నిర్వహించనున్న పింఛన్‌దారుల దినోత్సవంలో సభ్యులందరూ పాల్గొవాలని కోరారు.

అవగాహనతోనే హెచ్‌ఐవీ నియంత్రణ


నరసన్నపేట: ఉర్లాంలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

నరసన్నపేట: అవగాహనతోనే హెచ్‌ఐవీ వ్యాధి నియంత్రణ సాధ్యమని ఉర్లాం, మాకివలస పీహెచ్‌సీ వైద్యులు సుజాత, శిరీష అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది శుక్రవారం ర్యాలీ అవగాహన ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యులు.. మాట్లాడుతూ ప్రజలందరూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

కొత్తూరు: నివగాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడు సోమేశ్వరరావు ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం సువ్వారి నిర్మల చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు గణపతిరావు హెచ్‌ఐవీపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎయిడ్స్ అక్షర క్రమంలో కూర్చున్నారు.

పాతపట్నం: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని సీహెచ్‌సీ వైద్యులు సునీత, అనితలు అన్నారు. పాతపట్నంలో సీహెచ్‌సీలో ప్రపంచ ఎయిడ్ దినోత్సవంలో భాగంగా వ్యాధిపై వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీని నిర్వహించారు. సీహెచ్‌సీ నుంచి ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించి, మానవ హారం చేశారు. ఐసీటీసీ బాబురావు, వైద్యులు షణ్ముఖరావు, శిమ్మన్నాయుడు, దేవిప్రసాద్ ఉన్నారు.

ఆమదాలవలస: అవగాహనతోనే ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని ఆమదాలవలసలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో జె.రవిబాబు సూచించారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నారాయణరావు, సిబ్బంది ఉన్నారు. అలాగే పట్టణంలోని టీఎస్ఆర్ బీఎస్సీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులో ర్యాలీ, మానవహారం చేపట్టారు.

పాతపట్నం: పాతపట్నం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్‌పై విద్యార్థులకు కల్పించారు. ప్రిన్సిపాల్ కణితి శ్రీరాములు మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ చక్రపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.